THE ANDHRA PATRIKA, MADRAS

తెలుగు మెఱుగులు
గ్రంథకర్త:
శ్రీ॥ వేటూరి ప్రభాకరశాస్త్రి
వెల రు 3/- తపాలాఖర్చులు 080
ఆంధ్రగ్రంథమాల, మద్రాసు 1

ఆంధ్రపత్రిక

శ్రీమద్భగవద్గీత
గ్రంథకర్త శ్రీ కాశీనాథుని నాగేశ్వరరావుగారు
అరవముద్రణము
వెల రు 400 పోస్టేజి రు 0-100
ఆంధ్రగ్రంథమాల, మద్రాసు 1

Regd. No. M, 1118 సంపుటం 38 సంచిక 46 FOUNDER DESODHARAKA K NAGESWARA RAO శుక్రవారం 18-5-1951 వెల 1 అణా

నెహ్రూ సూచనలప్రకారం ధాన్యం సప్లయికి అమెరికా సెనెట్ నిర్ణయం

'పర్షియాలో బ్రిటన్ తొందరపడితే రష్యా సైనికజోక్యం తథ్యం'

టెహరాన్ పత్రిక హెచ్చరిక

టెహరాన్, మే 16 "బ్రిటన్ మూర్ఖంచేసి అబదాన్ నూనె గని ప్రాంతాన్ని ఆక్రమిస్తే, రష్యా తన సేనలను పర్షియాలోకి పంపటానికి సిద్ధంగా ఉన్నది "అని 'దాద్' అనే పర్షియన్ పత్రిక నేడు నూచించినది

1921 సంవత్సరపు సోవియట్ పర్షియాతో ఒప్పందాన్ని అనుసరించి బ్రిటిష్ సేనలు పర్షియాలో ప్రవేశించిన తక్షణం తమ సేనలను కూడా పంపటానికి రష్యన్ సైన్యాధికారులు సర్వసన్నాహాలూ చేశారని ఆ పత్రిక తెలియజేస్తున్నది

1921 ఒప్పందం ఈవిధంగా ఉన్నది మూడవ పక్షంవాళ్లెవరయినా పర్షియాను ఆక్రమించు కొనటానికి కానీ లేక రష్యా కోరే యుద్ధసర్వాలు జరిపే నిమిత్తం పర్షియాను స్థావరంగా చేసుకొనటానికి గానీ పాయుధ చర్య తీసుకున్న సందర్భంలో, రష్యా కోరినమీదట ఆ పాయుధ చర్యలు పర్షియా అరికట్టలేకపోతే పర్షియాలోకి తమ సేనలను పంపేహక్కు రష్యాకు ఉన్నది

మలాన్ హెచ్చరిక

కేప్‌టౌన్, మే 17 "పర్షియా నూనె తగాదా విషయమై బ్రిటన్, రష్యాలకు యుద్ధంవస్తే అది ప్రపంచ యుద్ధమే అవుతుంది అప్పుడు దక్షిణాఫ్రికాతనకర్తవ్యాన్ని నెరవేర్చు కుంటుంది" అని దక్షిణాఫ్రికా ప్రధాని డాక్టర్ మలాన్ నిన్న శాసన సభలో హెచ్చరించిరి

యుగోస్లావియా మీద దండయాత్ర జరిగినా, లేక రష్యన్లు పశ్చిమ జర్మనీపై దాడి చేసినా పైపరిస్థితే ఏర్పడుతు దని ఆయన చెప్పిరి

"పర్షియా పరిస్థితి చాల క్లిష్టంగా మారుతున్నది పర్షియాలో ముందు అరాచక పరిస్థితులను కలిగించి, ఆతరవాత కాతిభద్రతా పరిరక్షణ పేరుతో రష్యా ఆదేశంలోకి ప్రవేశించవచ్చును అందువల్ల బ్రిటన్ అమెరికా, పర్షియాలు వెంటనే ఒక ఒప్పందానికి రావటం అవసరం" అని ఆయన వివరించిరి

బ్రిటన్ పర్షియాలకు ఎచిసన్ విజ్ఞప్తి

వాషింగ్టన్ మే 17 "పర్షియా నూనె పరిశ్రమను జాతీయంచేసే విషయమై బ్రిటన్ పర్షియాలు నిగ్రహాన్ని ప్రదర్శించవలెను. తగాదాను సామరస్యంగా పరిష్కరించుకొనటానికి వారికి ఎన్నో అవకాశాలు ఉన్నవి" అని అమెరికా విదేశాంగ మంత్రి ఎచిసన్ నిన్న విలేఖరులతో గోష్ఠి జరుపుచూ పల్లడించిరి

"అమెరికా ప్రభుత్వం పర్షియా, బ్రిటన్‌ల వైఖరిని ఆమోదించనూలేదు విమర్శించనూ లేదు కేవలం తన సలహానుమాత్రం ఇస్తున్నది" అని ఆయన చెప్పిరి

అయితే ఆ సలహా ఏమిటో మాత్రం వెల్లడించలేదు

పర్షియా దౌర్జన్యవాద సంస్థ నాయకుని అరెస్టు

టెహరాన్, మే 16 ఫిదాయీ-ఇ-ఇస్లాం అనే ముస్లిం దౌర్జన్యవాద సంస్థ ప్రముఖ నాయకుడు అబ్దుల్ కాశింరఫీ నేటి ఉదయం అరెస్టుచేయబడినట్లు పర్షియన్ పోలీసు అధికారులు నేడు వెల్లడించిరి

"నేను అరెస్టుకావటం మొహమ్మద్ రజీ (ప్రధాని) అదృష్టమేనని చెప్పవలెను లేకపోతే మూడు రోజుల్లో అతడిని ఖూనీచేసి ఉండేవాడిని" అని అతడు చెప్పినట్లు పోలీసులు చెపుతున్నారు

1949 లో ప్రధాని హాజీర్ హత్య, 1951 మార్చిలో ప్రధాని రజ్ మారా హత్యల సందర్భంలో ఇతడిని పోలీసులు అన్వేషిస్తున్నారు

ఫిదాయీ-ఇ-ఇస్లాంసంస్థ అతి తీవ్రజాతీయవాది యీ సంస్థే ప్రధాని హాజీర్ ప్రధాని రజ్ మారా విద్యామంత్రి జంగా నేల హత్యలకు కారణమైనదని భావించబడుతున్నది ప్రధాని మొహమ్మద్ తమీద హత్యాప్రయత్నం జరుగుతుందన్న భయంతో పార్లమెంట్ భవనంలోనే నివసిస్తున్నారు

మాజీ ప్రధాని హుసేన్ ఆలాయూ టెహరాన్ సైనిక గవర్నర్ నూ హత్యచేయ ప్రయత్నించారన్న కారణంతో ఈ సంస్థసభ్యులు 17 మంది నిర్బంధించబడిరి అయితే ప్రధాన నాయకుడు నవాబ్ సఫవీమాత్రం పట్టుబడలేదు

కొరియా యుద్ధం త్వరలో ముగిసే సూచన?

వాషింగ్టన్ స్టార్ వ్యాఖ్య

వాషింగ్టన్ మే 16 అనుకున్న దానికన్నా త్వరగానే కొరియా యుద్ధం ముగిసిపోవచ్చునని వాషింగ్టన్ స్టార్ పత్రిక నేడు సూచించినది అమెరికన్ సెనేట్ సభ్యులయిన ఫాండ్ కా ఫాసెన్‌లు 'కొరియా విషయమై త్వరలోనే గొప్పవార్త రాబోతున్నది అని ఊరికనే చెప్పరని ఆ పత్రిక అంటున్నది

"రష్యా కొరియాకు తన సైనికబలాన్ని పంపి తద్వారా ప్రపంచ యుద్ధానికి సిద్ధపడితేతప్ప సైనా కొరియాలో తన ఉద్యమాన్ని సాగించలేని పరిస్థితి ఏర్పడినది అందువల్ల చైనీయులు తమ సైన్యాన్ని రక్షించుకునే నిమిత్తం రాజీకి రావచ్చును" అని ఆ పత్రిక వివరించినది

ఫ్రెంచి సోషలిస్టు సూచన

పారిస్ మే 16 కొరియాలో కమ్యూనిస్టు సైనికు తిరిగి యుద్ధ విరమణ ప్రతిపాదనలు చేయటం అవసరమని ఫ్రెంచి సోషలిస్టుపార్టీ సమావేశం నిన్న సూచించినది

యుద్ధ విరమణ జరిగినతరవాత, వ్యవహారాన్ని ఒక సమితి కమిషన్‌లో పెట్టాలనీ ఆ కమిషన్‌లో ఆసియా దేశాలు ఉండాలనీ ఆ సమావేశం సూచించినది

"సమితి విధానంవల్ల యుద్ధాన్ని పరిమితం చేయడం కష్టమౌతున్నది"

బ్రిటిష్ స్టేట్ మంత్రి కెనెత్ యంగర్ ప్రకటన

ఆక్స్‌ఫర్డ్, మే 16 "ఐక్యరాజ్యసమితి కొరియాలో అనుసరిస్తున్న ఆయోమయ విధానంవల్ల, యుద్ధాన్ని పరిమితపరచే సమస్య మరితే విమర్శిస్తున్నది యుద్ధంని స్తరించకుండా ఉంచాలంటే సమితివిధానంయొంతో నిగ్రహాన్ని ప్రదర్శించవలెను కాని యుద్ధరంగంలో కలుగుతున్న కష్టాలవల్ల నిగ్రహం కష్టమే కాగలదు ప్రస్తుతపరిస్థితులలో సైనా దిగ్బంధన వల్ల పరిస్థితులు తీవ్రతరం కాక తప్పదు" అని బ్రిటిష్ స్టేట్ మంత్రి కెనెత్ యంగర్ నిన్న యిక్కడ ప్రసంగించుచూ హెచ్చరించెను

చైనాకువెళ్ళే ఎగుమతులపై నిషేధాన్ని యుద్ధావసరాలకు ఉపయోగపడే సరుకుల వరకే విషేధించటం మంచిదని బ్రిటిషు ప్రభుత్వం అభిప్రాయపడుతున్నట్లు ఆయన వెల్లడించిరి

గ్లాడ్విన్‌జబ్ విమర్శ

న్యూయార్క్, మే 16: "చైనా మీద వాణిజ్య దిగ్బంధనం విధించటంవల్ల ఆదేశానికి ఏమీ కష్టం కలగదు కనుక అది నిరుపయోగమని బ్రిటిషు ప్రభుత్వం భావిస్తున్నది" అని భద్రతామండలిలో బ్రిటిషు ప్రతినిధిగాఉన్న సర్ గ్లాడ్విన్‌జబ్ నిన్న న్యూయార్కు న్యాయవాద సంఘంలో మాటలాడుచూవెల్లడించిరి

"చైనా విదేశ వ్యాపారంమీద అసలు ఆధారపడదు కాని మిగిలిన దేశాలలో చాలా వాటికి చైనాతో వ్యాపారం తప్పనిసరి ఆఖరికి అమెరికన్ కంట్రోలుకింద ఉన్న జపాను కూడా చైనాబొగ్గను తెప్పించుకోవలసి వస్తున్నది విదేశవ్యాపారం విషయంలోఅమెరికా పరిస్థితి మిగిలిన దేశాలతో ఎంతో భేదిస్తున్నది అమెరికా దాదాపు స్వయంపోషకంగా ఉన్నందువల్ల విదేశ వ్యాపారంతో ఎక్కువ నిమిత్తంలేదు కాని బ్రిటను, తదితరదేశాల పరిస్థితి వేరు" అని ఆయన వివరించిరి

సమితిలో చైనా ప్రాతినిధ్యంపట్ల అమెరికా ప్రాతికూల్యం

వాషింగ్టన్ మే 16 "సమితిలో సభ్యత్వానికి కమ్యూనిస్టు చైనా పెట్టుకునే దరఖాస్తును అమెరికా ప్రతిఘటిస్తుంది అయితే దానిని అడ్డగించటానికి వీటోను మాత్రం ప్రయోగించలేదు వీటో ఒక్క భద్రతామండలికి మాత్రమే అధ్యాయిస్తుంది" అని అమెరికా విదేశాంగమంత్రి ఎచిసన్ నేడిక్కడ విలేకరులకు తెలియజేసిరి

భద్రాచలంలో 119 డిగ్రీల ఎండవేడిమి

—(o)—

భద్రాచలం, మే 14 ఈ వేళ యీ పట్టణంలో ఎండవేడిమి 119 డిగ్రీల దాకా హెచ్చింది ఉదయం 9 గంటలదాటిన తరువాత సాయంత్రం చల్లబడే వరకు ఎవరూ గడపవలసి వచ్చుటకు రాకాలక పోయిరి

ఋణంగానే 20 లక్షలటన్నులధాన్యం సరఫరా

సరకుల రూపంగా తీర్చుకునే పక్షంలో మోనజైట్, మంగనీసు సరఫరా చేయాలని షరతు

వాషింగ్టన్, మే 16 ఇండియాకు ఋణంగా 20 లక్షల టన్నుల ఆహారధాన్యాలు సరఫరా చేయడానికి ప్రతిపాదించబడిన బిల్లును అమెరికా సెనేట్ ఈరోజున ఏకగ్రీవంగా ఆమోదించినది

కొక్కంగా కాక, సరకుల రూపంగా ఈఋణం తీర్చుకొనడానికి ఇండియా నిర్ణయించే పక్షంలో ఆసరకులలో మోనజైట్ మంగనీసు ఉండితీరాలని ప్రతిపాదించే సవరణ తీర్మానాన్ని కూడా సెనేట్ ఆమోదించినది

ఋణం ఒడంబడిక జరుపుటకే నిమిత్తం భారత ప్రభుత్వంతో రాయబారాలు సాగించే ఆర్థిక సహకారసంస్థకు ఈబిల్లురీత్యా ఋణమరతులు నిర్ణయించడంలో కొంత అధికారం ఉండును

భారతప్రభుత్వం ఈఋణాన్ని కొక్కంగా రూపంగా తీర్చుకొనవచ్చును అయితే సరకుల రూపంగా తీర్చుకునే పక్షంలో ఇండియా అమెరికాకు తప్పనిసరిగా మోనజైట్ మంగనీసు ఎగుమతి చేయవలసి వచ్చును

సెనేట్ ఆమోదించిన బిల్లులో మొత్తం ఆహారధాన్యాలలో సగం ఉచితంగాను తతిమ్మాసగం ఋణంగాను సరఫరా చేయడానికి మొదట ప్రతిపాదన జరిగెను ఇప్పుడు ఈ బిల్లుకు ప్రతినిధులసభ పరిశీలిస్తున్న బిల్లుకు భేదమేమీలేదు ప్రతినిధులసభలో బిల్లుపై ఈ వారం చర్చలు జరుగవచ్చును

సెనేట్ ఆమోదించిన ఇతర సవరణ తీర్మానాలలో ఈ క్రిందివిధంగా ఉన్నది -

(1) అమెరికాలోని ప్రత్యేక సంస్థలు తమంతే తాము ఇండియాకు ఉచితంగా సరఫరాచేసే ఆహారపదార్థాలను నౌకలలో రవాణాచేయడానికి అయ్యే వ్యయాన్ని ఆర్థిక సహకారసంస్థ భరించును (2) దేశంలో సరఫరాలకు తగినంతవరకు ఉన్నట్లు వ్యవసాయశాఖామంత్రి నిర్ణయించే పర్యంతం ఇండియాకు సరఫరాచేసే నిమిత్తం ఆహారధాన్యాల సేకరణ ప్రారంభించకూడదు (8) ఈ ఋణంపై మొదటి అయిదు సంవత్సరాలలో ఇండియా చెల్లించవలసిన ఇండియాలోని అమెరికన్ విద్యాసంస్థల, ధర్మసంస్థల సహాయానికి ఉన్నత విద్యాసముపార్జనకు అమెరికావచ్చే భారతీయ విద్యార్థులు, ఉపాధ్యాయుల సహాయానికి వినియోగించవలెను

మార్పల్ ప్రణాళికానికి సంబంధించిన ఋణాల పద్ధతినే ఇండియాకు కూడా ఋణం ఇవ్వడం జరుగును అందువల్ల ఋణపు సరతులు ఇండియాకు ఇబ్బంది కలిగించేవిగా ఉండవనికొందరు సెనేటర్లు చెప్పుచున్నారు మార్పల్ ప్రణాళిక ఋణాలు 30,35 సంవత్సరాల కాలపరిమితితో తక్కువ వడ్డీతో తీర్చవలె అనులో వాయిదాలు చెల్లించడం ప్రారంభం కావడానికి ముందు 6 8 సంవత్సరాల వ్యవధి కూడా ఉండును

మోనజైట్ మంగనీసుల విషయంలో ఆమోదించబడిన సవరణతీర్మానం ఇక్కడి వారికి ఆశ్చర్యం కలిగించినది

మాస్కో రేడియో తీవ్రవిమర్శ

వాషింగ్టన్ మే 15 ఇండియాకు అమెరికా ఆహార ధాన్యాలు పంపే విషయంపై మాస్కో రేడియో చేసిన విమర్శను ఇక్కడి రేడియో మానిటర్సు ఈరోజున రికార్డు చేసిరి మాస్కో రేడియో ఇలా వ్యాఖ్యానించినది — "రెండు కళాశాలల పర్యంతం బ్రిటిష్ సామ్రాజ్య వాదులు పొగిడిచిత్రపల ప్రభుత్వం ఫలితంగా ఇండియాలో ఆహార కొరత నానాటికీ అధికమైనది బ్రిటిష్‌వారి పరిపాలనక్రింద ఇండియాలోని వ్యవసాయ పరిస్థితి తారుమారైనది ఇండియా చిప్పకూలు ఆధారం చేసుకుని, ఇండియాను తమ ప్రాబల్యంక్రిందకు తెచ్చుకొనడానికి అమెరికాలోని ధనిక వర్గాలవారు ఇప్పుడు ప్రయత్నించుచున్నారు

"35 కోట్లమంది భారతీయులకు సంభవించిన కష్టాలు తీర్చడానికి సహాయం చేస్తామనే వంకతో, కొరియాలో తాను సాగిస్తున్న దురాక్రమణను బలపరచమని వారు ఇండియాను కోరుచున్నారు కాని, అమెరికనుల మోసానికి ఇండియా లొంగడం లేదు"

భారతదేశక్షామం ఆస్ట్రేలియా సాయం

మెల్బోర్న్ మే 15 భారతదేశములోని క్షామనివారణకు ఏవిధముగా సహాయము చేయవలసినదనే విషయమై ఆస్ట్రేలియా ప్రధాన మంత్రి రాబర్ట్ మెంజీసుగారును వ్యాపార శాఖామంత్రి జాన్ మాక్‌ఈవెనుగారును కొన్ని పదతులను గూర్చి చర్చించిరి

ఈ సమస్యరపు పంటలో నిల్వ ఉన్నటు

(2 వ పేజి చూడుడు)

అమెరికానుండి జూలైలో ఇండియాకు ఎక్కువగోధుమల సరఫరా

వాషింగ్టన్, మే 16 జూలైనెలలో అమెరికా దాదాపు 15 50 000 లాంగ్ టన్నుల గోధుమలు ఎగుమతిచేయగలదని ప్రభుత్వవ్యవసాయశాఖ నేడు ప్రకటించినది

ఆనెలలో ఇండియాకు ఎగుమతిచేయడానికి కేటాయించిన మొత్తం జూన్ నెలలో ఎగుమతికి కేటాయించినదానికన్న ఎక్కువ తతిమ్మా దేశాలకు ఎగుమతిచేసే మొత్తాలను తగించడమైనది

జూలైనెలలో 10 లక్షల టన్నుల గోధుమలు 5,50 000 టన్నుల ముతికధాన్యాలు ఎగుమతిచేయడం జరుగుతుందని కూడా వ్యవసాయశాఖ ప్రకటించినది

జూలైలో ఇండియాకు మొత్తం 2 50,000 టన్నుల ఆహారధాన్యాలు ఎగుమతిచేయడానికి నిర్ణయం జరిగినది కంట్రాక్టుజరిగేపక్షంలో ఇంకా అదనంగా ఎగుమతిచేయడానికి కూడా ఏర్పాట్లు జరుగును

ఈ ఏడాది మార్చి ఏప్రిల్ మే, జూన్ నెలలలో సరాసరి నెలకు 17 50 000 లాంగ్ టన్నుల ఆహారధాన్యాలు ఎగుమతిచేయడానికి కేటాయించడమైనది

సెన్నపట్నం, మే 17 మిలోమారు అనుసీమరు 7600 టన్నుల గోధుమలతో అమెరికానుండి మే 18 వ తేదీని మదరాసురేవుకు వచ్చింది వెయ్యిటన్నులను యిక్కడ దింపి తతిమ్మాసరుకు కలకత్తా కొంపోబడును

గుంటకల్- బెజవాడ రైలుకు ప్రమాదం

దున్నపోతులతో ఢీకొన్నందున ఇంజను పట్టాలు తొలగుట

కంభం మే 16 గుంటకల్ నుంచి బెజవాడకు పోవునైలు నిన్న సాయంకాలము సుమారు 4-30 గంటలవేళ యిదటికి 6 మైళ్ల దూరములో పట్టాలు తప్పినది ప్రమాద కారణము, మూడు దున్నపోతులు దెబ్బలాడుకొనుచు అకస్మాత్తుగా పట్టాల మీదికి వచ్చుటచే డ్రైవరు బండిని ఆపే వ్యవధిలేక దున్నపోతులను ఢీకొనవలసి వచ్చెను మూడు దున్నపోతులు వెంటనే మరణించినవి రెండు పట్టాల కిరువైపుల పడినవి మూడవది పట్టాల మధ్య పడెను దానిమీదుగా రైలు వచ్చినపుడు ఇంజను మొదటి చిన్న చక్రము మాత్రము పట్టాలు తప్పి 8 గజములు స్లీపర్సు మీద పడిచినది ఈ సమాచారము సైఅధికారులకు తెలుపగా రాత్రి సుమారు 10 గంటలకు క్రేన్‌ను తెచ్చి యింజన్‌ను తిరిగి పట్టాలమీద నుంచిరి తర్వాత ఇండియాగిపోయినది

ఉత్తర అట్లాంటిక్ సంధి

గ్రీసు టర్కీల సభ్యత్వానికి అమెరికా ప్రతిపాదన?

న్యూయార్కు మే 16 ఎన్నో కారాలు సంభాషణలు జరిపినతరువాత ఉత్తర అట్లాంటిక్ సంధిలో గ్రీసు, టర్కీ దేశాలను కూడా చేర్చుకొనవలసినదని ప్రతిపాదించడానికి అమెరికా నిశ్చయించినట్లు తెలియుచున్నది ఈ సందర్భంలో అమెరికా ఇదివరకే బ్రిటన్, ఫ్రాన్సు దేశాలతో సంప్రతింపులు జరిపినది

కొత్త దేశాలను సంధిలో చేర్చుకొనడానికి సభ్యదేశాలన్నీ అంగీకరించవలసిన అవసరం ఉన్నది

జనరల్ ఐసెన్‌హోవర్‌తో పారిస్‌లో జరిపిన సంభాషణల ఫలితంగా యూరపు రక్షణ సన్నాహాలలో పాలుగొనే అవకాశం గ్రీసుకు లభించే పరిస్థితి ఏర్పడినట్లు గ్రీసు ప్రభుత్వ విదేశాంగశాఖ నేడు ఏథెన్స్‌లో ప్రకటించినది

సింగపూరులో సైన్యాధిపతుల రహస్య సంభాషణలు

సింగపూరు మే 16 ప్రస్తుతం సింగపూరులో రహస్య సంభాషణలు జరుపుచున్న మూడు పెద్దమ్ అగ్రరాజ్యాల సైన్యాధిపతుల సమావేశం మరికొందరోజులవరకు పొడిగించబడినది సమావేశానంతరం శుక్రవారంనాడు తమ సంభాషణల ఫలితాలపై ఒక ప్రకటన చేయడానికి వారు నిశ్చయించిరి

ఈసమావేశం చేసే సూచనలను బ్రిటిష్, అమెరికన్ ఫ్రెంచి ప్రభుత్వాల తరిశీలనార్థం పంపడం జరుగును

ఇరుపక్షాలకూ సమ్మతంగా నేపాల్ మంత్రివర్గ వ్యవహారాల పరిష్కారం

నెహ్రూ సమక్షంలో జరిగిన సవ ష్టిసంప్రతింపులఫలితం

న్యూఢిల్లీ మే 16 భారతప్రధాని పండిట్ నెహ్రూతో నేపాలు మంత్రివర్గసభ్యులు ఈవేళ అపరాహ్ణం సంయుక్తంగా సంప్రతింపులు జరిపిరి, నేపాలు పరిపాలనా నిర్వహణలో ఏర్పడిన ప్రతిష్టంభనను తొలగించుటకు తాము అనుసరించవలసిన మార్గం ఏమిటి అనే విషయమై ఉభయపక్షములు ఈ సమావేశంలో సంపూర్ణమైన సమాధానమునకు వచ్చినవి

విదేశాంగ కార్యాలయం చేసిన ప్రకటన పాఠం ఇది:

నేపాలు ప్రధానమంత్రి కోయిరాలా ప్రభృతులు ఈవేళ అపరాహ్ణం ప్రధాన మంత్రి నెహ్రూతో సంయుక్తంగా సంప్రతింపులు జరిపిరి నేపాలు ఆర్థిక పురోభివృద్ధి కోసరమూ, రాజకీయ సుస్థిరత కోసమూ నేపాలు మంత్రివర్గసభ్యులు అభ్యుదయ దృక్పథంతో పరస్పరం సహకరించుకొనవలెనని ఇరుపక్షాలవారు ఈసమావేశంలో ఒప్పందము చేసుకొనిరి నేపాలు ప్రధాన మంత్రి యితర మంత్రులూ కొద్దిరోజుల్లో ఖట్మాండూకు తిరిగివెళ్ళి తమ సహచరులతో సంప్రతింపులు జరిపి నేపాలు సుస్థిరత కోసమూ, పురోభివృద్ధికోసమూ వివిధమైనసూత్రాలు చేయడం అవసరమా నిర్ణయించ గలరు

భారతప్రధానితో నేపాలు మంత్రులు ఈ సంప్రతింపులు కిగం 15 వ తేదీ ప్రారంభమై మరుసటి జాబితాకి అంతమైనవి

నేపాలు ప్రధాన మంత్రి ఈ వేళ సాయంత్రం అధ్యక్షుడు రాజేంద్రప్రసాద్‌ను దర్శనం చేసుకొనెను

ఢిల్లీలో జరిగిన సంప్రతింపులు సఫలమైనందుకు నేపాలు మంత్రివర్గంలోని కాంగ్రెసు పక్షీయులూ రాజవర్గంవారూ తమ సంతోషం వెలిబుచ్చిరి

మహారాజా మోహన్ షంషేర్ జంగ్ బహదూర్ రానాగారు ఇటీవలనుండి ప్రధాన మంత్రిగా ఉండటానికి కాంగ్రెసువర్గం సమ్మతించిందని తెలుస్తున్నది ప్రభుత్వంలోనూ పెంపులు చేయవలసిన తతిమ్మా మార్పులు, మంత్రులు ఖట్మాండూకు వెళ్ళిన తర్వాతే నిర్ధారణ చేయబడతవి మంత్రి వర్గాన్ని పునర్నిర్మించటం పదవులను పునర్విభజించటం, ఈ రెండూ కాంగ్రెసు వర్గంవారు కోరుతున్న మార్పులలో ముఖ్యమైనవి

తాత్కాలిక పార్లమెంటు హోదాలో సలహాదారులతో మూడవ ఒక సలహా సంఘమును నియమించవలెనని ఉభయ వర్గాలు అంగీకరించుకున్నట్లు తెలియుచున్నది

ఈ సలహాసంఘం ప్రభుత్వానికి అవసరమైనప్పుడల్లా సలహా యిస్తూవుంటుంది గవర్నర్లతోను జిల్లా మజిస్ట్రేట్లతోను గ్రామ పంచాయతీలతోను సంప్రతించి ప్రభుత్వం తగినవారిని సలహాసంఘానికి సభ్యులుగా నామినేట్ చేస్తుంది ఈ సలహాసంఘాన్ని జూన్ మాసాంతంలోగా నెలకొల్పాలని మంత్రివర్గం ఉద్దేశించుచున్నది బి పి కోయిరాలాగారు పత్రికా విలేఖరులతో ప్రసంగించుచూ తాము కోరుచున్నదల్లా మంత్రివర్గం పరస్పర సహకారంతో కృషి చేయాలని మాత్రమేనని, అవతలి పక్షంవారు తమతో సహకరిస్తామని యిప్పుడు వాగ్దానం చేసిరనీ, ఢిల్లీలో జరిగిన సంప్రతి ఫలితంగా ఈ రెండు వర్గాల మధ్య పూర్వ వైరస్యం పూర్తిగా తొలగిపోయినదనీ చెప్పిరి

నేపాలు మంత్రులు ఖట్మాండూకు శుక్రవారంనాడు బయలుదేరుదురని తెలియుచున్నది

1951 52 సం॥ల కార్పొరేషను నీటివన్నె డ్రెయినేజి స్కీములకు రూ 5 12,000 గ్రాంటుగాను రూ 6 72 000 ఋణంగానూ యిచ్చుటకు ప్రభుత్వం వారు అంగీకరించిరి

వరంగల్లు జిల్లాలో తిరిగి కోయవారి ఉద్ధృతం

వరిచేలనాశనం పుట్లకు పుట్లధాన్యం అపహరణ

హైదరాబాదు, మే 16 వరంగల్లు జిల్లాలో కోయజాతి దుండగుల ఉద్ధృతం తిరిగి ప్రబలమైంది ఈనెల 12 వ తేదీనాడతి సుమారు ఒక ఇరవైమంది కోయలు గర్గిగూడెంలో ఒక వరిపొలాన్ని సర్వనాశనంచేసి, గడికి నిప్పుపెట్టి, ఒక పుట్టెడుధాన్యం మోసుకొని పోయినారు వారే తిరిగి నరసంపేట-తాలూకా పరిసరాలలో ఆకుల జనార్దనరావు అనే అతని తాలూకు పూరి పసుపులపాకను తగులబెట్టి పదిపుట్లధాన్యం కాజేసుకొని పోయినారు 14 వ తేదీనాడు అంగాల అడవిలో పాయుధ దుండగులకూ, పోలీసులకూ జరిగిన సంఘర్షణలో తుపాకీ కాల్పుల ఫలితంగా ఇద్దరు దుండగులు హతమైనారు 11 వ తేదీనాడు చిల్లకోని కొండలో ఒక దుండగుడు హతమైనాడు అతడు ఫలానా అని మాత్రం గుర్తుచిక్కలేదు అతని దగ్గర 16 నిండు ప్రాణపు తోటాలు దొరికినవి

తిరుమలాయపురంపై సాయుధ కమ్యూనిస్టుల దాడి

భద్రాచలం మే 15 సుమారు 30 మంది సాయుధ కమ్యూనిస్టులు ఈ నెల 7 వ తేదీ రాత్రి హైదరాబాదు సంస్థానానికి చెందిన తిరుమలాయపురంపై దాడిచేసినట్లు అధికారపూర్వకంగా తెలిసినది వారు మిరియాల సీతడు అనే ఒక కోయధనికుని చంపివేసి, మేడం రాముడు అనే అతని ఇల్లు లూటీచేసి సుమారు 500 రూపాల సొత్తు అపహరించుకొని పోయినట్లు తెలిసినది ఆ సొత్తులో ఒక బియ్యపుబస్తా రెండుకందుల బస్తాలు కూడ ఉన్నవి తెదనంతిరము వారందరు పశ్చిమ గోదావరి పరిహద్దులోని తమ ఆవాసాలకు వెళ్ళిరి

"ప్రస్తుతం సమ్మెచేయడం అనుచితం"

దక్షిణ ఇండియా రైల్వేపనివారి తీర్మానం

దక్షిణ రైల్వే పనివారి సంఘ కార్యవర్గం వారు తాంబరంలో మే 18, 19 తేదీలలో సమావేశమై ప్రస్తుతం సమ్మెచేయుట అనుచితమని తీర్మానించిరి అయినను ఫెడరేషను ఉత్తరువు సమర్థించి అన్నిశాఖలలోను జూను 2వ వారము నుండు కాలమున సమ్మెకు నిశ్చయించిరి

వస్త్రపరిశ్రమ

టారిఫ్‌బోర్డు విచారణ విరమణ

బొంబాయి, మే 16 ధోవతులు చీరెలు మొదలైన కొన్ని రకాల వస్త్రములను ఉత్పత్తిచేయుటకు మిల్లులకు అసలు నిజంగా ఎంత వ్యయం అవుతున్నదీ వాటిని తైలమ్ముతున్న ధరలకూ ఉత్పత్తి వ్యయానికీ ఎంత లేదా వున్నదీ విచారించవలసిందని భారత ప్రభుత్వం కొంతకాలం క్రిందట టారిఫ్‌బోర్డుకు ఆదేశించింది

కాని ఆ తర్వాత ప్రతి మిల్లులోను సగానికి సగం మగ్గాలను ప్రత్యేకం చీరెలు ధోవతులు నేయటానికి ఉపయోగించవచ్చునని ప్రభుత్వం అనుమతి యివ్వటంతో వీటి ఉత్పత్తి ఇటీవల బాగా పెరిగింది, ఇందువల్ల ఈ విచారణ అవసరం అని ప్రభుత్వం యిప్పుడు నిశ్చయించింది

గంటల పంచాంగం

ఖర సం॥ వైశాఖ శు॥ ద్వాదశి
1951 సం॥ మే 18 శుక్రవారం
శు॥ ద్వాదశి రా 8 38 తు॥ త్ర ప 1-15 వర్జ్యం
రా 8-41 ల 10-11 కు
శు॥ త్రయోదశి మే 19 శనివారం
శు॥ త్రయోదశి సా 5 58 చిత్ర శు11-84వర్జ్యం
సా 4-38 ల 6-6 కు

ఆంధ్రపత్రిక

ఒడలేయని యొరపరి చిన వరవడి
యుత్రిఘటము తన మనంబున కగు దా
కారుణుకు నవిసేతుమనికి నవరాయుడను
వరమధురర్మవరమాం కె న్ (మహాభారతము)

ఖర సం॥ వైశాఖ శు॥ ద్వాదశి
శుక్రవారం

చేనేత సత్యాగ్రహము

నూలుకొరతవలన ఏర్పడిన విషాద పరిస్థితులను ప్రభుత్వ దృష్టికి తీసుకొని రావలెనను ఉద్దేశ్యముతో చేనేత పారిశ్రామికులు నగరములో సత్యాగ్రహము ప్రారంభించి నెల రోజులైన అయినది ప్రారంభించి నప్పటినుండి అటు సత్యాగ్రహులు, ఇటు ప్రభుత్వఅధికారులు నేటి వరకు ఒకేవిధానమును అనుసరించు చుండిరి లోగడనగరములో రాష్ట్రీయ స్వయంసేవక సంఘమువారు సత్యాగ్రహము సాగించినపుడుకూడ అధికారులు ఇట్లు ప్రవర్తించిరి దేశములో పరిస్థితులు అర్థికముగ సాంఘికముగ, రాజకీయముగ, అస్థిరముగనున్నవి కొందరికి పని లేక పోవుట, మరికొందరికి పని లభించియు అందువలన వచ్చు వేతనములు ఎండుట వలనపండుటయు ఇంకను కొందరకు అన్నవస్త్రములు లేక కష్టపడు చుండిరి

రాష్ట్ర, కేంద్ర ప్రభుత్వములు ఈ పరిస్థితులను చక్కచేయు అనుప్రయత్నములు చేయుచున్నవి. తగినంతగ ఫలింపక పోవుటకు ప్రభుత్వ విభాగములు కూడ కొంతవరకు కారణములే అంత మాత్రమున ప్రభుత్వము ప్రతిసమస్యను అలక్ష్యము చేసెననిగాని, సమస్యా పరిష్కారము నకు ప్రయత్నించుట లేదని గాని అందోళన చేయుట భావ్యముగాదు రాష్ట్రములో వివిధ ప్రాంతములందు చేనేతవారు సత్యాగ్రహమును ప్రారంభించిన సందర్భమునకూడ, ఇందు వలన వారాకాంక్షించు ప్రయోజనము లభించు అవకాశము లేదని తెలిపియుంటిమి నూలుకొరత తీర్చుటకు రాష్ట్రప్రభుత్వము కేంద్ర ప్రభుత్వముపై ఒత్తిడి తెచ్చుట కంటె చేయకలిగినది లేదు లోగడ పరిశ్రమల మంత్రి మెహతాబ్‌గారు మద్రాసు వచ్చినపుడును, రాష్ట్ర పరిశ్రమలమంత్రి ఢిల్లీ వెళ్ళినపుడును నూలుకొరతవలన రాష్ట్రములో చేనేత పారిశ్రామికుల స్థితి ఎంత దుర్భరముగనున్నదో తెలిపికి రాష్ట్ర అసెంబ్లీ ఈ సమస్యపై చర్చించి ఈ రాష్ట్రమునకు ఎక్కువగ నూలుసప్లయి చేయవలసిందని కేంద్ర ప్రభుత్వమును కోరెను

మిల్లులు పూర్తిగ సహకరించి నూలు ఉత్పత్తిని అధికముచేసినగాని ఈ 'క్షామస్థితి' తొలగదు ఈలోపున ఇతరదేశములనుండి నూలును ఎక్కువగ దిగుమతి చేసుకొనిన పరిస్థితి కొంతవరకు చక్కబడు అవకాశమున్నది అదికూడ కేంద్ర ప్రభుత్వమువల్లనే జరుగవలసి యున్నది! రాష్ట్ర ప్రభుత్వము ఈ నూలు దిగుమతుల విషయమునను, ఈ రాష్ట్రమునందు తయారగు నూలును ముందు ఈ రాష్ట్రావసరములు తీర్చుటకు వినియోగించు విషయమునను కేంద్రప్రభుత్వ సమ్మతిని సంపాదించుటకు ప్రయత్నించవలెను. చేనేత పారిశ్రామిక నాయకులును సత్యాగ్రహులును విరమించి రాష్ట్రప్రభుత్వము ఆమోదముతో కేంద్రప్రభుత్వమునకు పరిస్థితులను నివేదించుట యుక్తము స్థానికాధికారులుకూడ శాంతియుత సత్యాగ్రహము జరుపువారిపై దౌర్జన్యము చేయుట సత్యాగ్రహులను నిర్జన ప్రదేశములందు వదలుట మున్నగు చర్యలను విరమించి సత్యాగ్రహ విరమణకు తోడ్పడుట సమంజసము

నియోజక వర్గాల విభజన

అధ్యక్షుని ఉత్తరువు గురించి ప్రధానమంత్రి వివరణ

న్యూఢిల్లీ, మే 16 నియోజకవర్గాల విభజన ఉత్తర్వులలో ముఖ్యాంశ మంతు సభవారి ఎదుట ఇప్పుడు బాహాటముగ చేయబడిన వనీ యింకా మిగిలిన శాలుగైదు ఉత్తర్వులూ కూడా మే 18 వ తేదీన (శుక్రవారంనాడు) సభలో నివేదించబడుగలవనీ ప్రధానమంత్రి పండిట్ నెహ్రూ పార్లమెంటుగారు తెలిపిన ఒక ప్రశ్నకు సమాధానముగా చెప్పిరి

హైదరాబాదు, బరిస్సా తిరువాన్కూర్ కొచ్చిన్‌లలో షెడ్యూల్డు కులములవారికి 4 సీట్లు రిజర్వు చేయబడినవి, ఈ విధముగా రిజర్వు చేయబడినవి

హైదరాబాదుకు పార్లమెంటులో మొత్తం 25 సీట్లున్నవి; ఇందులో షెడ్యూల్డ్ కులములవారికి 4 సీట్లు రిజర్వు చేయబడినవి, షెడ్యూల్డ్ జాతుల "వారికి సీట్లు ప్రత్యేకించ బడలేదు

ఒరిస్సాకు పార్లమెంటులో 20 సీట్లున్నవి, ఇందులో 3 సీట్లు షెడ్యూల్డ్ కులములవారికి 4 సీట్లు షెడ్యూల్డ్ జాతులవారికి ప్రత్యేకించబడినవి

తిరువాన్కూర్ కొచ్చిన్‌కు పార్లమెంటులో మొత్తం 12 సీట్లు ఉండగా, అందులో 1 సీటు మాత్రం షెడ్యూల్డు కులములవారికి ప్రత్యేకించ బడినది షెడ్యూల్డు జాతుల వారికి సీట్లు కేటాయించ బడలేదు

హైదరాబాదు రాష్ట్ర శాసన సభలో 175 సీట్లు ఉండగా అందులో 81 సీట్లు షెడ్యూల్డ్ కులములవారికి 3 సీట్లు షెడ్యూల్డ్ జాతులవారికి ప్రత్యేకించ బడినది

జనరల్ ఎన్నికలు

ఉదకమండలం, మే 16 జనరల్ ఎన్నికలను ఎలాగైనా ఈ సంవత్సరాంతములోగానే కానివ్వడం మంచిదని బొంబాయి గవర్నరు రాజాజుహోరాజ్ సింగ్ ఈనేత యిక్కడ నొక్కి చెప్పెను

ఇతర రాష్ట్రములనుండి ఆహార ధాన్యములు సకాలంలో సప్లయి కావటంవల్ల బొంబాయిలో ఇక్కడ ఆహార పరిస్థితి చాలవరకు కుదుట బడినదని ఆయన అన్నెను

చేనేత సత్యాగ్రహం

విరమిస్తే రాయబారం వింటానని మంత్రిగారి సూచన

మదరాసు, మే 17: నూలుకొరత గూర్చి చేనేతకాంగ్రెసువారు జరుపుచున్న సత్యాగ్రహం ఎట్టి మరతులేక విరమించితే వెంటనే జారీకిరవుపు రాయబారం వినుటకుఅంగీకరింతునని పరిశ్రమలశాఖ మంత్రి పెరుమాళ్ స్వామిరెడ్డిగారు నేడు తెలిపిరి 29000 టేక్లు నూలు సెలకు యిచ్చుటకష్టమనియు యిదైనా కేంద్రప్రభుత్వంవారి చేతిలోనున్నది గాని, తమ రాష్ట్రప్రభుత్వంవారు చేయవలసిందేమి లేదనియు వారు చెప్పిరి

సహకార సంఘంలో చేరదలచినవారికి మగ్గానికి రూ 50 చొ॥న బుణము యివ్వగలమనిరి

నేడు మదరాసు సత్యాగ్రహదళంవారు శ్రీమతి దొడ్డి పద్మావతిగారి నాయకత్వమున చాకలిపేటలో బయలుదేరు పరిక్రమ తిరువత్యూరు హైరోడ్డు వద్ద పోలీసులు అటకాయించిరి శ్రీమతి పద్మావతిగారు సేలమీద కూర్చొనగా, అడిషనల్ పోలీసుతో వారిని బలవంతంగా పోలీసులు మోటారువానులో ఎక్కించి తీసుకొనిపోయిరి

పవుంటురోడు మైలాపూరు త్యాగరాయ నగరం వేయిదీపాలు సైదాపేట ట్రిప్లికేనులు నుండికూడ వేరు వేరు సత్యాగ్రహదళములు బయలు దేరినవి పోలీసులు అరెస్టుచేసిరి

నిన్న అరెస్టుచేసిన స్త్రీలను రాత్రి 9 గంటలకు విడుదలచేసిరి మరికొందరు బాలింతలను పొద్దేరి తీసుకపోయి విడిచిరి కొందరిని తిరవల్లూరులో అర్ధరాత్రి విడిచిరి

నిన్న హర్తాళ్ దినమున సైదాపేట చేనేత సత్యాగ్రహదళమునకు నాయకత్వం వహించిన కన్నియప్పన్ ఎం ఎల్ ఎ, ఎం ఎస్ రత్నవేలు (కాంగ్రెసేతర కాన్సిలరు) గార్లను ఉదయం 10 గ అరెస్టుచేసి, లాకపులో ఉంచి 3 గంటలకు విడుదలచేసిరి

చేనేత హర్తాళ్ సభలు

మద్రాసు, మే 17: సెక్రటేరియట్ ఎదుట జరుగుచున్న చేనేతవారి సత్యాగ్రహమును బలపరచుచునూ, చేనేతవారి సమస్యను సత్వరమే పరిష్కరించమని కేంద్ర రాష్ట్ర ప్రభుత్వములను కోరుచునూ దిగువ నుదహరించిన పట్టణములలో నిన్న జరిగిన సభలలో తీర్మానములు చేయబడినట్లు వార్తలు వచ్చినవి

ధర్మవరం కదిరి, ప్రొద్దుటూరు, చీరాల పేరాల ఒంగోలు, గుర్లపల్లేరు, పొలకొల్లు, పెనుమర్రు అమలాపురం ఆదంట రాయవరం, చిట్టివలస, పర్లాకిమిడి రాజమండ్రి గ్రామాదులలో సభలు జరిగినవి

బందరు చేనేతవారి ఊరేగింపు

బందరు మే 16: తమ కోర్కెలను తీర్చుటకు ప్రభుత్వం యింతవరకూ తొట్టి చర్యతీసుకొనక పందుకు అనుమతి నూచకంగా యిచ్చటి చేనేతవారు ఉదయం పట్టణవీధులలో ఊరేగింపుగా తిరిగారు

రాజ్యాంగ సవరణ చట్టము

పార్లమెంటులో చర్చ

ఇంత తొందరపాటుకూడదని శ్యామప్రసాద్ ముఖర్జీ విమర్శ

ఢిల్లీ, మే 16 రాజ్యాంగ చట్టమును సవరించుట కొరకై ఇండియా పార్లమెంటులో ప్రతిపాదింపబడిన సవరణ చట్టము అత్యంతావశ్యకమనియు ఈ సవరణ చట్టప్రకారముగా భారత రాజ్యాంగమును సవరణచేయనియెడల రాజ్యాంగము యొక్క ముఖ్యోద్దేశములకే భంగము కలుగునని యు పేరు ప్రధాన మంత్రి నెహ్రూగారు ఆ సవరణ చట్టమును సమర్థించుచు యిట్లుపన్యసించిరి

న్యాయ విచారణ సభలలోని న్యాయమూర్తులు కెప్పుడ తీర్పుల మూలంగా చాలా ముఖ్యమైన జమీందారీరద్దు చట్టములు అమలు జరుగక నిలిచియున్నవి న్యాయసభల తీర్పులను గౌరవించవలసినదే కాని, ఆర్థికంగా సాంఘికంగా దేశాన్ని ఉద్ధరించ వలసిన బాధ్యత మనముందున్నది ఇది రైతు జనోద్ధరణార్థమైన చట్టము ఈ చట్టమువల్ల యెవరికైనను హానిచేయవలెనను ఉద్దేశములేగు కాని యీ చట్టమువల్ల మనము ఎవ్వరినీ నష్టపరచుటలేదు కాని కొందరు జనులు నష్టపడకతప్పదు

బాబ్వా తంత్రముపకు సంబంధించిన ప్రాతిపదిక హక్కులను కట్టుదిట్టముచేయుట కొరకై ఉద్దేశింపబడిన సవరణలు పార్లమెంటుకు గల అధికారమును స్పష్టీకరించుచున్నవి ఈ అధికారములను ప్రస్తుతపు ప్రభుత్వముగాని, పార్లమెంటుగాని చలాయించుట అసంభవము దేశానికి సంబంధించిన విషయ పరిస్థితిగాని అంతరాయ విషయపరిస్థితిగాని ఏవైన ఏర్పడినప్పుడు మాత్రమే యీ ప్రత్యేకాధికారము అమలు జరుపబడును పత్రికలు తమకు తెలిసిన విషయములను అభిప్రాయములను యథేచ్ఛగా ప్రకటించుటకు అనుమతి నిచ్చుట మంచిదిగాని అట్టి అభిప్రాయ ప్రకటనను నిరోధించుట మంచిదికాదు అయినప్పటికి అట్టి అనుమతికూడా ఒక పరిమితికలదు ముఖ్యంగా దేశానికి ప్రభుత్వానికి ప్రమాదావహ సంభవించినప్పుడు, అట్టి స్వేచ్ఛను కొంత అరికట్ట వలసియుండును జమీందారీల రద్దు చట్టమును అమలుపరచుటకుగాను రాజ్యాంగ చట్టమును సవరణ చేయవలెనని నెహ్రూ చెప్పినప్పుడు సభలో హర్షధ్వనులు వినిపించెను కాని, పత్రికా స్వాతంత్ర్యమును (వాక్స్వాతంత్ర్యమును) అరికట్టవలెనని నెహ్రూ చెప్పినప్పుడు సభలో ఉత్సాహము ప్రకటింపబడలేదు

డా॥ శ్యామప్రసాదు ముఖర్జీగారు యీ రాజ్యాంగ సవరణచట్టమును ప్రతిఘటించుచు చాలా తీవ్రంగా ఇట్లు ఉపన్యసించిరి ఈ రాజ్యాంగసవరణ చట్టమును ప్రతిపాదించుట మూలంగా యీ రాజ్యాంగ చట్టమును ఒక చిత్తు కాగితపు ముక్కగా పరిగణించడమైనది ఈ సవరణ చట్టమును ఆమోదించినట్లయితే మనప్రజలు కష్టపడి గడించిన స్వాతంత్ర్యమును మే సంహరించుకొనినట్లగును

జమీందారీ రద్దు చట్టమునకు సంబంధించిన పనస్యను పురస్కరించుకొని తికమక పడగూడదు ప్రొఫెసర్ యస్ కె రంగాగారి కిట్లు చెప్పిరి జమీందారీ రద్దుచట్టమును న్యాయసమ్మత మొనర్చుటకై ఉద్దేశింపబడిన రాజ్యాంగ సవరణ ఉండవలసిన దే భారతదేశమునుయొక్క విదేశ వ్యవహార విధానమును నిలుపుచు విషయములో కల్పింపబడిన నిరోధకములవల్ల కొన్ని ప్రమాదములు కలవు అట్టి ప్రమాదములు లేకుండా చేయవలెనని యీ సవరణ చట్టమును పరిశీలించి పరిష్కరించెడి పెక్టు కమిటీని కోరుచున్నాను

దర్బాంగ మహారాజాగారు - ప్రజాస్వాతంత్ర్య ధర్మవిరతులమని చెప్పుకొనెడివారు యీ రాజ్యాంగ సవరణ చట్టములోని సవరణలను చేయబూనుకొనుట యోగ్యముకాదు

పార్లమెంటులోని కాంగ్రెసుపార్టీ కార్యదర్శియగు పండిత ఠాకూరాసు భార్గవాగారిట్లు చెప్పిరి వాక్స్వాతంత్ర్యమును అరికట్టుటకై ఉద్దేశింపబడి నిబంధనలు చాలా విషాదకరంగానున్నవి ఎవైనా సమంజసమైన నిబంధనలను మాత్రము యీసవరణ చట్టములో పొందుపరచ వచ్చును

పెనుకబడిన తులములవారి ప్రత్యేక పౌరుషములు

రాజ్యాంగ చట్టములోని 15 వ నిబంధనకు సవరించుటకొరకై ప్రతిపాదించబడిన సవరణ విషయమై అవగాహన కలుగబడియున్న కులముల వర్గముల ప్రత్యేక ఆదరణాభిమాన విషయమై సవరణను గూర్చి పండిట్ నెహ్రూ యీక్రింది రీతిగా చెప్పెను పెనుకబడిన వరములవారియెడల రాష్ట్రీయ ప్రభుత్వములు ప్రత్యేకాభిమానమును చూపవచ్చునని ఉపదేశపూర్వకముగా పలహామాత్రముగా రాజ్యాంగ చటములో నిబంధన కలదు కాని యీ రాజ్యాంగ చట్టములోని ప్రాతిపదిక హక్కులలోని అజ్ఞాపూర్వకముగా అదేశింపబడిన ధర్మసూత్రములు తద్విరుద్ధముగా నున్నవి రాజ్యాంగచట్టములోని ఆదేశ నిబంధనకు ఉపదేశ నిబంధనకు గల భేదమైరుధ్యమును తొలగించవలసి యున్నది అందుకొరకై యిప్పుడొక సవరణ చేయడమైనది ఈ వ్యవహార సమస్య యీ సవరణవల్ల పరిష్కారము కాజాలదు కాని ఆ సమస్యకు సంబంధించిన ఒక కొత్త అంశమును యీ సవరణ మూలంగా పొక్కపర్చాలేంచడమైనది ఈ సవరణ ద్వారా కులాభిమానాలు తత్వమును యీ సందర్భములో ఉద్ధరించవలెనని మాకు ఉద్దేశము కాదు కులాభిమానాలు చూపించుటకున్నూ పెనుకబడియున్న జాతులను ఉదరించుటకున్నూ చాలా వ్యత్యాసము కలదు ప్రస్తుతము దేశము ఒక పరివర్తనావస్థలో నున్నది ఈ పరివర్తనావస్థలో విస్తృతమైన విద్యాసౌకర్యములు లేవు కనుక కొన్ని విధములైన విద్యా శిక్షణములందు పెనుకబడిన వర్గములవారికి ప్రత్యేక పౌరుషములను కలుగజేయవలెను అందరికీ సమానావకాశములే ఉండవలెనే యెయెడల, సంఘములలో యిప్పుడున్న విద్యా సంస్కార వ్యత్యాసములు ఉన్నవి ఉన్నట్లుగానే యుండును

పత్రికా స్వాతంత్ర్య నిరోధకనిబంధన

రాజ్యాంగచట్టంలోని 19 (2) నిబంధనను సవరించుటకో ఒకసవరణ కలదు భారతదేశమందున్నంత పత్రికా స్వాతంత్ర్యము ఏ యితర రాజ్యంలోనూ లేదు కాని మన దేశములో కొన్ని జేజబాబుజారీ పత్రికలు చాలా అధ్వాన్నమైన వ్రాతలు వ్రాయుచున్నవి యీ వ్రాతలు చాలా కంటకముగా నున్నవి అసత్యపూరితములైన, అసభ్యాదకరమైన వ్రాతలు వ్రాయుచున్నవి ఇప్పుడు యీ సవరణ ప్రకారముగా పార్లమెంటుకుగల అధికారము స్పష్టీకరింపబడినది పత్రికలను నిరోధించుటకు పార్లమెంటుకు అధికారములేదని న్యాయమూర్తులు తీర్పు చెప్పుటవల్ల పార్లమెంటుకు ఉండవలసిన అధికారము యీ సవరణ మూలముగా స్పష్టీకరింపబడినది విదేశములతో సూచ్యాత్మక్ష్మ సంబంధ వ్యవహారములను నిలుపుచు విషయములో మాత్రమే యీ పత్రికా స్వాతంత్ర్యం కట్టుదిట్టము ఉద్దేశింపబడినది ప్రజాశాంతికి సంబంధించిన విషయములలోను పొరపులను పురికొల్పుట విషయములోను, పత్రికల స్వాతంత్ర్యమును కట్టుదిట్టము చేయడమనును ఇదివరలో తెలంగాణాయందు ప్రభుత్వముయొక్క పోలీసు అధికారమును, మిలిటరీ అధికారమును ధిక్కరించి తిరుగుబాటుచేయుట సంభవించినది అటువంటి సందర్భములలో గత రెండు మూడు సంవత్సరాలలో ప్రభుత్వము తన నిర్బంధ చర్యలను గత్యంతరములేక అమలు పరచవలసి వచ్చెను

రాష్ట్ర ప్రభుత్వములు కాలించిన కొన్ని చట్టములు అధర్మములని న్యాయసభలచే తీర్పు చెప్పబడెను అట్టి చట్టములు-అనగా జమీందారీ రద్దు చట్టము వంటివి - అమలు జరుగక నిలిపివేయ బడవలసివచ్చెను ఈ సవరణ చట్టమునకు అనుబంధముగా కోర్టులు అక్రమమని ఖండించిన చట్టముల జాబితా ఒకటి చేర్చబడినది అట్టి చట్టములను అమలుజరుపు విషయములో కాలహరణము శేకుండు నిమిత్తమై యీ సవరణను ఇందులో పొందుపరచడమైనది

పండిట్ నెహ్రూ 70 నిమిషముల సేపు ఉపన్యసించెను

నేడు పార్లమెంటులో 150 మంది సభ్యులు హాజరైరి మంత్రులందరునూ హాజరైరి పండిట్ నెహ్రూ ఉపన్యసించినప్పుడు తన ఉపన్యాస సందర్భములో రాజ్యాంగ చట్టమునందలి 29 (2) నిబంధన విషయమై సందర్భపరకంగా ప్రస్తావించిరి అనిబంధనను సవరించి మార్పు చేయడమనేది అసంభవమని మీకు అభయమీయ దలచుచున్నానని చెప్పిరి 15 (8) క్లాజు సవరణ కూడా యిప్పుడు చేయవలసినంత అగత్యం లేదని కూడా నెహ్రూనూచించెను కనుక ఇప్పుడు 15 (8) క్లాజుకు సూచింపబడిన సవరణ సెలెక్టుకమిటీవారిచే యీ సవరణ సంస్కరింపబడునని సూచించెను కాని ఏవిధంగా సంస్కరించబడునో చెప్పలేదు

పండిట్ ఠాకూర్దాసు భార్గవా గారు తమ ఉపన్యాసమును ముగింపకపూర్వమే నేటికి సభ ముగిసెను తిరిగి రేపు పార్లమెంటు సమావేశమగును

రాజ్యాంగ సవరణ చట్టమును పరిశీలించుటకై నియమించబడ ప్రత్యేక కమిటీకి చెయిర్మనుగా పండిట్ నెహ్రూను సభాధ్యక్షులు నియమించెను

నెహ్రూ సూచనలప్రకారం అమెరికా ధాన్యం సప్లయి

(1వ పేజి తరువాయి)

వంటివి కొంత వచ్చే సంవత్సరపు నిధులోనుగనుక కాచి యుంచబడును అట్టి నిల్వపంటను భారతదేశమునకు సప్లయి చేయవలెనని యోచింపబడెను ఈపథకము ఆస్ట్రేలియా గోధుమపంట నిర్వాహకవరము వారికి నివేదింపబడును ఈవిషయమై అధికారికత్వ ప్రకటన ఏమిన్నీ చేయబడలేదు అగోధుమలను ఆస్ట్రేలియానుండి ఇండియాకు నావల మీద ఏరీతిగా రవాణా చేయవలెనను విషయమై గోధుమపంట బోర్డువారు నిర్ణయించెదరు

ఇదిగాక మరొక పద్ధతిని కూడా యోచించిరి అంతర్జాతీయ గోధుమ ఒడంబడికను అతిక్రమించి వక్కర దేశం డానే ఇండియాకు వెంటనే మరొక 50 వేల టన్నుల గోధుమపిండిని సప్లయి చేయుటకై అంతర్జాతీయ గోధుమ వ్యవహారి మండలి యొక్క అనుమతిని పొందవలెను కాని, అనుమతిని పొందనియెడల ఆగస్టునెల తర్వాతనే తిప్ప అగోధుమ పిండి ఇండియాకు రవాణాచేయ వీలులేదు

మరొకపద్ధతిమనగా గోధుమలుకాకుండా బార్లీ గాని విత్యింగాని మొక్కజొన్నలు గాని ఉచితంగా భారతదేశానికి ఒకవానకు సరిపడిన సరకును పంపవచ్చును

అమెరికా ఆలస్యం

ఇండియాకు ఆహారధాన్యములను సప్లయి చేయు విషయములో అమెరికా పార్లమెంటు నందు ప్రతిపాదింపబడిన చట్టములు త్వరగా ఆమోదింపబడక కాలయాపనము జరుగుచుండుటవల్ల ఆసియా రాజ్యాల ప్రజలకందరికీ నిరుత్సాహము, ఆశాభంగం కలుగుచున్నదని అమెరికాలోని ఇండియా లీగు ప్రెసిడెంటయిన జే జే సింగుగారు అమెరికాలోని ఒక రేడియో ప్రోగ్రామునందు మాట్లాడుచు చెప్పిరి

సప్లయి సరిగా లేదు

పాకిస్తానునుండి ఇండియాకు బియ్యము రవాణా చేయబడుటకు ఒడంబడిక జరిగియుండెను కాని, యీ ఒడంబడిక ప్రకారముగా సక్రమంగా బియ్యం వాపలబిందట ఇండియాకు రవాణా యగుటలేదు అందుచేత అబిక్యమై పాకిస్తాను ప్రభుత్వముతో మాట్లాడుట నిమిత్తము ఇండియా ఆహారశాఖ కార్యదర్శి విష్ణు సాహాయగారు రేపు ఢిల్లీనుండి కరాచీకి విమానంమీద పోవుచున్నారు పాకిస్తాను సప్లయి చేయుచున్న బియ్యం ఏమిరాకగాలేదు కరాచీలోని ఇండియా ప్రభుత్వ ప్రతినిధి ఏరికోరి నిర్ణయించిన పబియ్యము కొలబట్టలను పంపబడెను కాని దానిపైనను అతడు అభిప్రాయపడినట్లు, విధిలేక స్వీకరించెను

పత్రికా స్వాతంత్ర్య నిరోధకనిబంధన

